**⁂ ధనుర్మాసోత్సవమ్ ⁂ శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ⁂**

**⁘ రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 02.01.2022 ⁘**

**⁘ సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ⁘**

**⁘ గానం : డా॥ ఆముక్తమాల్యద సుషమ బృందం, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, తి.తి.దే. ⁘**

**01.** పల్లవి :

ఘనకరి బలము కలిగి అరులను జూచి ।
వెనుదిరుగని నందుని కోడలా లెమ్మా ॥ ॥ ఘనకరి ॥

**02.** చరణం :

ఘనతర సౌరభము చిలికెడి కుసుమముల్ ।
మనమలర ధరియించు మహిళా నీళా ।
మానినీ తల్పును తీయుమ మాధవీలత మంటపమ్ముృన ।
పూని నిద్దుర చెందు కోకిల గుంపులెల్ల కూయసాగె ॥
॥ ఘనకరి ॥

**03.** చరణం :

అన్ని దిక్కుల యందు అరచె కుక్కుటములు । అతివా వేగమె లెమ్మా ।
వెన్నునొక్క చేతబంతీ వేరొక చేత । తిన్నగా ధరయించీ లెమ్మా ।
కన్నులను మిరుమిట్లు గొల్పెడి । కంకణాద్యా భరణ రవములు ।
చెన్ను మీరగ గడియ దీయుమ । చెంగలువ చేదోయి తోడను ॥
॥ ఘనకరి ॥

- - -